# దొంగసొమ్ము దొంగలపాలు



వరప్రసాదరావు సంఘసేవకుడు. ఊళ్లో వరదలు వచ్చినా, ఇళ్లు కాలినా, అంటువ్యాధులు ప్రబలినా, డబ్బా పుచ్చుకుని, రసీదు పుస్తకం చంకన పెట్టుకుని సహాయనిధి వసూలు చేయడానికి వస్తుంటాడు. అతనికి అనేక రాజకీయపార్టీలతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధం వుంది. అందరికీ తలలో నాలుకగా వుంటాడు. అతనికి వున్నట్టుండి హరిజనుల కోసం ఒక ధర్మసత్రం కట్టించాలని బుద్ధి పుట్టింది. అందుకోసం ఊరి పెద్దలతో ఒక కమిటీని వేసి తాను అధ్యక్షపదవి పుచ్చుకున్నాడు. కమిటీ మెంబర్లు నలుగురినీ వెంట వేసుకుని వెళ్లి ఘనంగానే చందాలు వసూలుచేయడం మొదలుపెట్టాడు. ఆ డబ్బుని బ్యాంకులోవేసేవారే కాని ప్రజాధనానికి సంబంధించిన ఖాతాలు ఇద్దరి పేరుమీద వుండాలి. కమిటీనైతే వేశారుకానీ కోశాధికారిగా ఎవర్నీ ఇంకా ఖాయంగా నియమించక పోవడంతో ఆ నియామకం జరిగేవరకూ, డబ్బును ఆయన దగ్గరే వుంచమన్నారు కమిటీ పెద్దలు. అందుకు అనిష్టంగా ఒప్పుకున్నాడు వరప్రసాదరావు.

ఉన్నట్టుండి ఊళ్ళో దొంగతనాలూ, బందిపోటు దొంగతనాలు ఎక్కువగా జరగడం మొదలుపెట్టాయి. బయటి ఊళ్లోనుంచి దొంగలు వచ్చారని కొందరంటే వున్న ఊరిదొంగలే వీరంతా అని మరికొందరు అనుకోసాగారు. ఏ రోజు ఎవరింటిమీద దొంగలు విరుచుకుపడతారోనని ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడపసాగారు.

ఆ రోజురాత్రి దొంగల కన్ను ప్రజాసేవకుడు వరప్రసాదరావు ఇంటిమీద పడింది. ఆయన అతిజాగ్రత్తగా బీరువాలో దాచిన ప్రజాధనాన్ని ఎత్తుకుపోయారు దొంగలు. ఈ వార్త ఊరంతా గుప్పుమని వ్యాపించింది.

మర్నాడు అత్యవసరంగా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశాడు వరప్రసాదరావు. వారిముందు "అయ్యలారా.. ఈ దొంగలు ప్రజాధనం బదులు నాకున్న సర్వస్వం, ఆఖరికి నా ప్రాణం అయినా దోచుకుపోయుంటే ఇంత బాధ పడేవాడిని కాను. కానీ నాదంటూ ఏదీ లేకపోవడంతో వారికా అవకాశం చిక్కక ప్రజాధనం మీద వారి కన్నుపడింది. ఏది ఏమైనా ప్రజాధనం నా ఇంట్లో ఉండగా పోయినప్పుడు అది ఎలా జరిగినా దాని పూర్తి బాధ్యత నాదే. చీమూ నెత్తురు కూడబెట్టయినా ఆ బాకీ తీరుస్తాను. ప్రజాధనాన్ని సంరక్షించలేని నన్ను ఈ అధ్యక్ష పదవినుంచి తప్పించవలసిందిగా వేడుకుంటున్నాను" అంటూ కళ్లనీరు పెట్టుకుని మాట్లాడాడు.

కె.ఆర్.కె. మోహన్

ఆయన మాటలకి మెంబర్ల హృదయాలు ద్రవించాయి. అనుకోకుండా జరిగిన ఈ దుర్ఘటనకి మీరెలా బాధ్యులవుతారు? మీరెలా అధ్యక్షులుగా వుండండి.

అంటూ బలవంతం మీద వరప్రసాదరావుని ఒప్పించారు.

వారం రోజులు గడిచేసరికి తిరిగి వరప్రసాదరావు ఇంట్లో దొంగలు పడ్డారు. కుటుంబమంతా ఊరి

---

ఎవ్వరూనమ్మనివిషయం: నీ అభిప్రాయానికి వ్యతిరేకమైన విషయం.

అప్పు ఇచ్చిన వాడు : అప్పుపుచ్చుకున్న వాడికంటే ఎక్కువ జ్ఞాపకశక్తి కలవాడు.

నేరస్థుడు : తప్పుచేసి పట్టుబడినవాడు.


మంచి సలహా : నీవు ఇదివరకే నిశ్చయించుకున్న పద్ధతిని మెచ్చుకుంటే మంచి సలహా అవుతుంది.

కుమారుడు : దగ్గరున్నప్పుడు మెడనొప్పి. కనపడకపోతే గుండెనొప్పి.

సలహా : ఇవ్వడము మణుగులెక్కలో ఆచరించడము తులాల లెక్కలో మనిషికి ఉండే చెడ్డ అలవాట్లలో ఒకటి.

ప్రకటన : నీవు బాగా ఎరిగివున్న వస్తువునే. నీవు ఎప్పుడూ చూడనట్టిది గాను దాని గురించి విననట్టిది గానూ భాసింపజేసే వర్ణన.

పొగడ్త : తినేవాడికితప్ప ఇతరులకు అసహ్యం కలిగించే వృత్తాంతం.




## మునిమాణిక్యం వారి నిర్వచనాలు

నిర్వహణసామర్థ్యము : ఇతరులచేత పనిచేయించి ప్రతిష్ఠ సంపాదించేవాడు.

వృధావ్యయం : నీ భార్యకు ఇష్టం లేని వస్తువులు కొనడం.

మొదలయిన : చెప్పిన దానికంటే ఇంకా ఎన్నో విషయాలు తెలుసుననే భావం చదివే వాడికి కలుగజేయుటకు ఏర్పడ్డ గుర్తు.

ఆర్థిక శాస్త్రవేత్త : డబ్బున్నవాళ్లకంటే, డబ్బు విషయమై ఎక్కువగా తెలిసిన డబ్బులేని వాడు.

వైద్యుడు : రేపు చావకుండా కాపాడడానికి ఇవ్వాళే చంపేవాడు.

అప్పుపుచ్చుకునే వాడు : ఏదో నీకొచ్చే దాంట్లోనే తన సంసారం కూడా గడవాలని చూసేవాడు.

కమ్యూనిజం : లేనివాళ్లందరూ ఉన్నవాళ్ల ఆస్తిని సమంగా పంచుకొంటానికి వేసిన పథకం.

క్లాసిక్ : ఒకరకం పుస్తకం దాన్ని ఎవరూ చదవరు. కాని చదివినట్లు మాట్లాడతారు.

మేఘాలు : ఆకాశంలో ఎప్పుడూ తిరుగుతుండే తేలికయైన పర్వతాలు.

ఎన్నికలలో అభ్యర్థి : ఎన్నికలకు నిలబడి తాను ఓడిపోయిందాకా

# దొంగలసొమ్ము దొంగలపాలు



కి వెళ్లడంతో ఆయనొక్కడే ఇంటికి కాపలాగా వున్నాడు.

దొంగలు వరప్రసాదరావుని గట్టిగా పట్టుకుని డబ్బూ వస్తువులు చూపించమని బెదిరించారు.

ఆయన తొణక్కుండా "నా దగ్గరేముంది నాయనలారా, నాకున్న ఆస్తి అంతా పుస్తకాలే. వాటిని చదువుకుంటూ కాలక్షేపం చేస్తాను. కావలిస్తే ఇల్లంతా వెతుక్కోండి" అన్నాడు.

వాళ్లు అలమారలూ బీరువాలూ తెరిచి చూశారు. వాటన్నిటి నిండా పుస్తకాలే. వంటింట్లో పాత్ర సామానుతప్ప వేరేమీ లేదు.

దొంగలు మళ్లీ గదిలోకివచ్చి తలపైకెత్తి చూశారు. సజ్జమీద కప్పును అంటుతూ పుస్తకాలు నిండుగా వున్నాయి.

వరప్రసాదరావు చిరునవ్వుతో "చూడండి బాబూ.. అన్నీ పుస్తకాలే.. అవే నాకున్న ఆస్తి" అన్నాడు.

దొంగల నాయకుడికి ఏదో అనుమానం వచ్చింది. తన వాళ్లని బల్ల ఎక్కి సజ్జమీదున్న పుస్తకాల్ని తొలగించి చూడమన్నాడు. అక్కడేమీ లేదు. అన్నీ పుస్తకాలే అంటూ కంగారు పడసాగాడు వరప్రసాదరావు.

ఆ మాటలు వాళ్ళేమీ వినిపించుకోలేదు.

పైన వెతుకుతున్న మనుష్యులకి పుస్తకాల మధ్య ఒక పెద్ద సూట్ కేస్ కనిపించింది. దానిని తెరిచి చూస్తే దానినిండా అన్నీ నగలూ, విలువైన వస్తువులూ, నోట్లకట్టలూను. ఆ పెట్టె పుచ్చుకుని, అబద్ధమాడినందుకు వరప్రసాదరావునెత్తిన ఓ దెబ్బవేసి ఉడాయించారు దొంగలు.

ఆ పెట్టెలో వున్న నోట్లు వరప్రసాదరావు దాచిన ప్రజాధనం. జరగని దొంగతనాన్ని ప్రచారం చేసి ఆ డబ్బు కాజేయాలని చూశాడు. కాని దాచిన దానితోపాటు అతని సొత్తును కూడా దొంగలు దోచుకుపోయారు. దొంగసొత్తు దొంగలపాలయ్యింది.

## విశాఖ సాహితి వారి విజ్ఞప్తి

సుప్రసిద్ధ కథారచయిత శ్రీ భమిడిపాటి రామగోపాలం(భరాగో)సమగ్ర కథాసంకలనం 28.9.90 లోగా వెలువరిస్తున్నామని నూరు రూపాయల వెలగల ఈ కథాసంకలనం 15.2.90లోగా రూ. 65.00 బ్యాంక్ డ్రాఫ్టుగాగాని మనియార్డరు ద్వారాగాని పంపేవారికి మార్చి మొదటివారంలో రిజిష్టర్డు పోస్టులో పంపగలమని భరాగో అభిమానులు, పాఠకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకో వలసిందిగా విశాఖ సాహితి కార్యదర్శి ఏ.యస్వీ రఘునాథరావు విజ్ఞప్తి చేశారు.

కథాసంకలనం

వలయు వారు

ఏ.యస్వీ రఘునాథరావు, కార్యదర్శి, విశాఖసాహితి, 26–14–388 ఉడ్‌యార్డ్ స్ట్రీట్, విశాఖపట్టణం–530 001.

## సేకరణ: తవుటు నాగభూషణం

ప్రజాభిప్రాయాన్ని గురించి గొప్పగా మాట్లాడి ఓడిపోయిన తర్వాత ప్రజలు అజ్ఞానులు అని చెప్పేవాడు.

**బేరము** : అమ్మేవాడు కొనేవాడు ఒకరినొకర్ను మోసగించుకోవడానికి చేసే ప్రయత్నం.

**దివాలా తీయడము** : నీ డబ్బు పంట్లాముజేబులో దాచి పెట్టి, రుణదాతకు కోటు ఇచ్చి దులిపి చూపే వాడు.

**మూర్ఖుడు** : తానుతప్ప మిగిలిన వారంతా తెలివి తక్కువ వాళ్లు అనుకునేవాడు.

**గ్రంథకర్త** : సమకాలికులను, స్నేహితులను విసిగించడంతో తృప్తిపడక ముందుతరాల వారిని ఏడ్పించడానికి ప్రయత్నించే వాడు.

**ఆశ** : అన్నీ నాశనమై పోయిన తరువాత చివరకు మిగిలేది.

**క్షమాపణ** : చేసిన తప్పులకు రావలసిన శిక్షను అనుభవించకుండా తప్పించుకునే మార్గము. చేయబోయే తిరస్కృతులకు పునాది.

**పెద్ద యువతి** : తన విషయమై గుట్టుమట్టులన్నీ బైటపడ్డ మంచి మనిషి.

**బుద్ధిహీనుడు** : పెద్ద బుద్ధిహీనుల చేత గుణవంతుడని పిలువబడే వాడు.

**ఫోర్జరీదారు** : కొత్తపేరును సంపాదించుకున్న వాడు.

**అనుయాయులు** : నాయకుల వెంట ఉండేవారు. అనుకున్న మొత్తం తమకు అందిన దాకా నాయకుని అంటిపెట్టుకుని తిరుగుతారు.

**వెనకబడిన జాతి** : అమెరికా నుండి అప్పు పుచ్చుకోడానికి ప్రయత్నం చేయని జాతి.

**బ్యాంక్** : అప్పు ఇచ్చే సంస్థ. అయితే నీవు ఆర్థిక దార్ఢ్యము కలవాడవని నీకు నిజంగా అప్పు అక్కరలేనంత ధనవంతుడనని నిరూపిస్తే అప్పు ఇస్తుంది. నీవు బీదవాడివైతే అప్పుడూ అప్పు ఇస్తుంది. కానీ, నీవు ఆ బాకీ తీర్చలేని స్థితిలో ఉన్నా తీర్చగలవని ఇంకో తీర్చలేని వాడు పూచీ ఇవ్వాలి.

**ఫిర్యాదు** : నీకు ఏదో అన్యాయం జరిగిందని ఇతరులకు చెప్పడము, అది నిజం కాదని నీకూ, వినేవాడికీ తెలిసినా, శ్రోత నీయెడల సానుభూతి చూపుతాడు.

